




నోట్‌పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖాధికారి కె. సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కేసరిగుంట కాలనీలో గల యానాది కాలనీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పొన్నగంటి రంగయ్య, చిన్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేలు విలువ చేసే నోటుపుస్తకాలు, స్టేషనరీ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కఠోర దీక్ష, నిరంతర సాధనను అలవర్చుకుని చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. హెచ్‌ఎం ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దాత రామయ్య గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగా మాల్యాద్రి, వలేటి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, సిఆర్‌ఎంటీలు రవికుమార్, రమణారెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

వ్యర్థాలతో నిండిపోతున్న పంటకాలువలు


మురుగును పరిశీలిస్తున్న నాయకులు


25వ డివిజన్‌లో .


20,21 డివిజన్‌లో .


26.డివిజన్‌లో .

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు చెరువు నుంచి వస్తున్న పంట కాలువలు నగరంలో వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధభరితంగా దోమల ఫ్యాక్టరీలుగా మారిపోయాయని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నగర నియోజకవర్గం పరిధిలో 9వ రోజు 47,48, 49,50 వార్డులలో కొనసాగిన సిపిఎం-ప్రజా పోరుయాత్ర నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం - ప్రజా పోరుయాత్ర పేరుతో జరుగుతున్న పాదయాత్ర 9వ రోజు రాజేంద్రనగర్‌లోని మహాలక్ష్మి గుడి సెంటర్ నుండి ప్రారంభమైంది. ఈ పాదయాత్రను సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.చంద్రారెడ్డి ప్రారంభించారు. పాదయాత్ర 47,48,49 ,50 డివిజన్ల పరిధిలోని విరాట్ నగర్, ఆనం వెంకటరెడ్డి నగర్, జయలలిత నగర్, ఈద్గా మిట్ట, తూకుమాను మిట్ట, సంతపేట, ములుముడి బస్టాండ్ సెంటర్ ప్రాంతాల మీదుగా కొనసాగింది.ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు చెరువు నుండి వెళ్లే పంట కాలవలు నగరంలో వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధ భరితంగా తయారయ్యాయని అన్నారు. ఉయ్యాల కాలువ, రామిరెడ్డి కాలువ, గచ్చు కాలువ మొదలైన ప్రధాన పంట కాలవలు పూర్తిగా మురుగు కాలువలుగా తయారయ్యి ఉన్నాయన్నారు. ఇవి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారై ఉన్నాయన్నారు. వీటివల్ల ప్రజలు అంటువ్యాధులు, విష జ్వరాలు బారిన పడుతున్నారన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలో కాలువల పూడికతీత పేరుతో కోట్ల రూపాయలు డ్రా చేస్తున్నారన్నారు. ఆ నిధులతో కాలువల పూడిక తీయకుండా ఏమి చేస్తున్నారన్నారు. నగర ఎంఎల్ఎ, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసినప్పటికీ వీటిపై దష్టి సారించకపోవడం విచారకరమన్నారు. వర్షాకాలంలో ముంపునకు గురయ్యే సందర్భంలో పేరుకు వీటిని సందర్శిస్తా రన్నారు.తక్షణమే అన్ని కాలువలు పూడికతీత తీయించి, రివిట్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రాంతాలలోని సైడు కాలువలలో పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు సరిపడినంత సిబ్బంది లేకపోవ డంతో ఈ పరిస్థితి ఎదురవుతు ందని, తక్షణమే కార్మికులను పెం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమ ంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌బీ, పి.చంద్రారెడ్డి, పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు అత్తిమూరి శ్రీనివాసులు, బీపీ నరసింహ, కత్తి పద్మ, పి.వేణు, శాఖ కార్యదర్శి రాజేంద్ర, ఫయాజ్, స్థానిక నాయకులు సురేష్, ఈశ్వరయ్య,చ కర్తం బాబు, రెహనుమా తదితరులు పాల్గొన్నారు.

26వ డివిజన్ ఆధ్వర్యంలో

నగర 26వ డివిజన్ శాఖ ఆధ్వర్య ంలో డివిజన్ సచివా లయాలు ఒకటి ,రెండు, మూడు వద్ద స్థానిక సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయం అధికారికి అర్జీ సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 2 నుంచి ఏడో తేదీ వరకు సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో రూరల్ పరిధిలోని అన్ని డివిజన్లలో "ప్రజాపోరు యాత్ర" నిర్వహించామన్నారు. ఆ సందర్భంగా ప్రతి డివిజన్‌లోని సమస్యలు ప్రజల ద్వారా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి. సంపత్ కుమార్, సీనియర్ నాయకులు పులిమి నరసింహారెడ్డి, సభ్యులు బి. శేషయ్య, రాదయ్య, ప్రవీణ్ బాబు, సిహెచ్. కష్ణ, శంకర్, వెంకటేశ్వర్లు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు

20 21 డివిజన్లో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ. సిపిఎం శాఖల ఆధ్వర్యంలో 20,21సచివా లయాలు వద్ద ధర్నా నిర్వహించి, అడ్మిన్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ. ఫిక్స్ ఛార్జీలు ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో కరెంట్ ఛార్జీల బారాలను ప్రజలపై మోపుతున్నారన్నారు. అధిక కరెంట్ చార్జీల పేరుతో తొలగించిన పింఛన్లు రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు తొలగించడం అన్యాయమన్నారు. వెంటనే తొలగించిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరారు.. కొండపాలెం గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆగస్టు 16వ తేదీ జరిగే ప్రజా ముట్టడి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు పోతురాజు శ్రీనివాసులు, నల్గొండ రమణయ్య, శ్రీనివాసులు, పార్టీ సభ్యులు మణి, గోవి, డబ్బుగుంట శ్రీనివాసులు, రత్నం, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక 25 డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్ మాట్లాడుతూ25 డివిజన్ బుజబుజ నెల్లూరు రేషన్ కార్డులు రానివారు, వద్ధాప్య పింఛన్, వికలాంగుల పింఛన్, వితంతు పెన్షన్ రానివారు, ఇంటి స్థలం లేని వారు అనేక మంది ఉన్నారన్నారు. టిడ్కో ఇల్లు వచ్చినవారికి ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సారెడ్డి. ఎ. మోహన్. ఎస్. వెంకయ్య. కె.కష్ణమూర్తి. టి.శ్రీనివాసులు. పి. పుల్లయ్య. బి.రవి. తదితరులు పాల్గొన్నారు.

దేశ ఔన్నత్యాన్ని చాటడమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు

భారతీయులందరూ ఒక్కటేనని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా మన భూమి - మన దేశం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.ఆజాదీకా అమత మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా 500 మీటర్ల భారీ జాతీయజెండాను ఆవిష్కరించి అనంతరం విఆర్‌సి సెంటర్ నుంచి గాంధీ బొమ్మ వరకు ప్రదర్శన నిర్వహించారు.కష్ణ చైతన్య కళాశాల విద్యార్థులు వందేమాతరం - మాదే ఈ తరం, ఎర్రకోటలో ఎగిరిన జెండా - ఎదురే లేదని చాటిన జెండా వంటి నినాదాలతో కదంతొక్కారు. ర్యాలీ ముందుభాగాన స్వాతంత్ర పోరాట యోధుల పాత్రలతో చిన్నపిల్లలు ఆకట్టుకున్నారు. తొలుత వి ఆర్ సి సెంటర్ లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన జెడ్‌పి ఛైర్ పర్సన్, చివర్లో గాంధీ బొమ్మ సెంటర్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమం ముగించారు.ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడారు.కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ చిరంజీవి, డి పి ఓ సుస్మిత, డ్వామా పిడి వెంకట్రావు, బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



బిడ్డను కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అల్లీపురం టిడ్కో హౌసెస్ వద్ద అధికారుల నిర్లక్ష్యంతో కరెంటు మీటర్లు తలపెట్టి చనిపోయిన బిడ్డ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో స్కూలు పక్కన 42 సెంట్లు సీలింగ్ భూమి ప్రభుత్వ భూమిని ప్రయివేట్ దారులు సొంతం చేసుకుని అమ్ముకున్నారన్నారు. ప్రభుత్వం విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనుమతుల్లేని ప్రయివేటు
టౌన్ బస్సులు నియంత్రించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అనుమతుల్లేని ప్రయివేటు టౌన్ బస్సులను నియంత్రించాలని సిఐటియు మండల కమిటీ, జిల్లా ఆటో కార్మిక సంఘం, ఆటోస్టాండ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందుకూరుపేటకు రెండు బస్సులకు అనుమతి లేదని ఈ విషయంపై గతంలో అధికారులకి విన్నవించిన చర్యలు తీసుకోలేదన్నారు. యథేచ్ఛగా ప్రయివేటు టౌన్ బస్సులు ఇందుకూరుపేటకు తిరుగుతున్నాయని తెలిపారు. ఈ అనుమతి లేని టౌన్ బస్సుల వలన సుమారు 300 ఆటో కార్మికుల కుటుంబాల వారు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇష్టారాజ్యంగా బస్సులు నడుపుతున్న యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుమతి లేని బస్సులపై చర్యలు తీసుకునే విధంగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ నెల్లూరు వారికి ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఆటో కార్మిక సంఘం, జిల్లా అధ్యక్షులు మారు బోయిన రాజా మాట్లాడుతూ తహశీల్దార్, ఎస్ఐలకు సమస్యను తెలియజేశామన్నారు. ఎస్ఐ ప్రైవేట్ టౌన్ బస్సు యాజమాన్యంతో హెచ్చరించినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. మొండిగా వ్యవహరిస్తూ నిబంధన ఉల్లంఘిస్తున్న ప్రయివేట్ టౌన్ బస్సులపై అధికారులు కఠిన చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కోశాధికారి వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు మురళి, ఇందుకూరుపేట ఆటో యూనియన్ పూర్వాధ్యక్షులు బాషా, అధ్యక్ష కార్యదర్శులు దయాసాగర్, వాసు, కమిటీ సభ్యులు నరసింహ, శ్రీనివాసులు, వెంకయ్య, పెంచలయ్య, సురేష్ పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన 14 ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజలనుంచి నేరుగా 50 అర్జీలను కమిషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సమస్యలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు.టిడ్కో గహాలకు సంభందించి వస్తున్న అభ్యర్థనలను విచారించి అర్హులందరికీ గహాలు కేటాయించాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు డ్రైను కాలువల నిర్మాణం , మంచినీటి సరఫరా సమస్యలను ప్రజల వద్దనుంచే నేరుగా విచారించాలని, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో డివిజనుల్లోని సమస్యలను గుర్తించి పరిష్కారానికి కషి చేయాలని కమిషనర్ సూచించారు. సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల అనుమతులతోనే స్పందన సమస్యలకు నాణ్యమైన పరిష్కారం అందించి క్లోజ్ చేయాలని తెలిపారు.స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని, సూచించిన గడువులోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కషి చేయాలని కోరారు

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్, అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో కలెక్టర్ హరినారాయణన్, ఎస్‌పి తిరుమలేశ్వర రెడ్డి, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ప్రొటోకాల్ అనుసరించి సీటింగ్ ఏర్పాట్లను, స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ఇన్‌ఛార్జి మంత్రి , జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రసంగ పాఠం కలదన్నారు. ఇందుకు సంబంధించి స్టేజి అలంకరణ, నిర్వహణ పగడ్బందీగా చేపట్టాలని ఆర్‌డిఒను ఆదేశించారు. సీటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు విచ్చేసే ఆహూతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీరు, స్నాక్స్ అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒను ఆదేశించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పిలు హిమవతి, శ్రీనివాసరావు, ఆర్‌డిఒ మలోల, జెడ్‌పి సిఈఓ చిరంజీవి, డిటిసి చందర్, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్ పిడిలు సాంబశివా రెడ్డి, వెంకట్రావు, నాగరాజు, డిఇఒ గంగా భవాని, తదితరులు పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్


కలెక్టర్‌తో మాట్లాడుతున్న అర్జీదారులు

స్పందన అర్జీలకు సత్వరమే పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి వచ్చే అర్జీలు సత్వరమే పరిష్కరించాలని, అవి పునరావతం కాకుండా అర్జీదారులు సంతప్తి చెందేలా పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కలెక్టర్, ఎం హరి నారాయణన్, డిఆర్‌ఒ వెంకట నారాయణమ్మ, జెడ్‌పి సిఇఒ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉందన్నారు. అర్జీదారులు కూడా ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్ర మంలో డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పీడీలు కె. సాంబశివారెడ్డి, హేనా సుజన్, డిఎంహెఒ పెంచలయ్య, డిఎస్‌ఒ వెంకటేశ్వర్లు, డిఇఒ గంగా భవాని, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా హర్ ఘర్ తిరంగ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఆజాదిక అమత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అత్యంత ఘనంగా "హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా, సర్పంచ్ సరళ కుమారికి, సొసైటీ డైరెక్టర్ మద్దెన వెంకట సుబ్బానాయుడు, గ్రామస్తులకు జాతీయ పతాకాలను అందజేయడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటి పైన జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాల ఉపా ధ్యాయులు తెలియజేయడం జరిగింది. పాఠశాలకు జాతీయ పతాకాలను, బహుమతులను అందజేసిన బెస్తవారిపేట, కొటాక్ మహేంద్ర బ్యాంక్, (ప్రకాశం జిల్లా, బ్రాంచ్ మేనేజర్) షేక్ అబ్దుల్ మునాఫ్‌ను హెచ్.ఎం అహ్మద్ బాషా, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. హిప్సి, విద్యులత, బి. కష్ణవేణి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పజాశక్తి-ఉలవపాడు: ఆజాద్‌కి అమత్ మహోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన ఉలవపాడు లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం వేడుకలు ర్యాలీ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు భారతదేశం ఆకతిలో కూర్చొని స్వాతంత్ర దినోత్సవం తెలియపరిచారు. ఈ కార్యక్రమం తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఎల్ చెంచమ్మ, మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, రమణయ్యలు జాతీయ జెండాను ఊపి ప్రారంభించారు. పాఠశాల నుంచి భారీ ర్యాలీతో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు 76వ స్వాతంత్ర దినోత్సవ పోరాటాల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, పిడి రమాదేవి, ఉమా సుధాకర్, సుధాకర్ రావు, విజయకష్ణ, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

జిఒ.నెం.107,108 రద్దుకు వినతి

ప్రజాశక్తి నెల్లూరు: ఐదు నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2023-2024 నుంచి ప్రవేశంపెట్టిన సెల్ఫ్ ఫైనాన్స్ కోటా కింద 35శాతం సీట్లను, ఎన్‌ఆర్‌ఐ కోటా కింద 15 శాతం సీట్లను మొత్తం వెరసి 50 శాతం సీట్లను అమ్ముకునేందుకు తీసుకొచ్చిన జీఓ నెంబర్ 107, 108 లను ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు సోమవారం కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ నెల 19 జూలై 20,23న జారీ చేసిన జీఓ నెంబర్ 107, 108 వలన పేద విద్యార్థులు అణగారిన సామాజిక తరగతులు, ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులు, మెరిట్ విద్యార్థులు చాలా నష్టపోతారు. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా బీసీ కేటగిరీ సీట్లను సష్టించి సీట్లను అమ్ముకునేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం చాలా శోచనీయమన్నారు. ఈ విధానం వలన రిజర్వేషన్, మెరిట్ విద్యార్థుల 64 సీట్లను కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ రెండు జీఓలను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ కోరుతుందన్నారు.కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి రమణయ్య, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, యాదవ సంఘం అసోసియేషన్ నాయకులు డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్‌యు.ఐ జిల్లా అధ్యక్షులు రాజా, పెన్షనర్ అసోసియేషన్ నుంచి గౌస్ బాషా, కుల వివక్ష పోరాట సమితి నుంచి పెంచల నరసయ్య, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నుంచి సతీష్ కుమార్ పాల్గొన్నారు.


పత్రం అందజేస్తున్న దృశ్యం

వార్డులు ఏకగ్రీవం


ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని కోవెరపాళెం గ్రామ పంచాయతీ 6వ వార్డు (ఎస్‌సి), పే దూరు గ్రామ పంచాయతీ 8వ వార్డు (కష్ణారెడ్డిపాలెం) (ఎస్‌సి) ఏకగ్రీవమైనట్లు ఎన్నికల ఎలక్ట్రోల్ ఆఫీసర్, ఎంపీడీఓ కన్నం హేమలత సోమవారం ప్ర కటించారు. ఈ రెండు వార్డుల సభ్యులు అనారోగ్యం కారణంగా మతి చెందడం జరిగింది. దాంతో ఈ రెండు వార్డుల్లో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ రెండు వార్డులకు ఒకొక్క నామి నేషన్ నక్కా మనోహర్ (కోవెర పాలెం), ఉయ్యాల బేబి (కష్ణా రెడ్డిపాలెం) మాత్రమే దాఖలు కావడంతో ఈ రెండు వార్డులు ఏ కగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు డిక్ల రేషన్ పత్రాలను వార్డు సభ్యులకు అందజేశారు. ఏకగ్రీవమైన ఈ రెండు వార్డులు వైసీపీ ఖాతాలో పడ్డాయి. పోటీ లేకుండా వార్డులు ఏకగ్రీవం కావడం వెనుక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహాయ సహకారాలున్నట్లు తెలిపారు.

'నాభూమి-నాదేశం'

ప్రజాశక్తి-కందుకూరు: మండలం లోని మహదేవపురం గ్రామ సచివాలయం పరిధిలో నా భూమి - నా దేశం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శశిధర్ రెడ్డి , అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సంజీవరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, సర్పంచ్, ఉప సర్పంచ్ , ఎంపీటీసీ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామీ సిబ్బంది అంద రూ పాల్గొనడం జరిగింది. దీనిలో భాగంగా పంచప్రాణ ప్రతిజ్ఞ, జాతీయ జెండాలతో ర్యాలీ కార్యక్రమం మొక్కలు నాటే కార్యక్రమం కలశంతో మట్టి కార్యక్రమం, పమిదలతో జ్యోతులను వెలిగించి వీరులకు వందనం తెలియచేసి తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

పిన్సిపల్‌కు అవార్డు

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పనిచేయుచున్న కదిరి నాగేశ్వర రావుకి స్వాతంత్ర దినోత్సవం సందర్భ ంగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డుకి ఎంపికైన ప్రిన్సిపల్‌కి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



ప్రజాసంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-వెంకటాచలం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థలో తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు పేదలకు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతున్న చూపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎటువంటి పెండింగ్ లేకుండా చుక్కల భూముల సమస్యలు సంపూర్ణంగా పరిష్కారమైనట్లు పేర్కొన్నారు . చుక్కల భూముల సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రిదేనని వివరించారు. 20 ఏళ్లుగా అనుభవిస్తున్న భూములకు హక్కులు కల్పిస్తున్నట్లు, సిజెఎఫ్ఎస్ భూములకు డీకేటీ పట్టాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.బ్రిటిష్ హయాంలో భూముల రీ సర్వే జరిగిందని తెలిపారు. సుమారు వందేళ్ల తర్వాత ముఖ్యమంత్రి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా భూముల రీ సర్వే చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తొలుత ప్రజల నుంచి మంత్రి కాకాణి అర్జీలు స్వీకరించి అధికారుల సమక్షంలోనే వాటికి పరిష్కార మార్గం చూపించారు. కొన్ని అర్జీలను పూర్తిస్థాయిలో విచారించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి మందల వెంకట శేషయ్య, ఎంపీపీ మంద కవిత, ఉప ఎంపీపీ కోదండరామిరెడ్డి, ఎంపిటీసీ, తహశీల్దార్ కష్ణయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


మంత్రి కాకాణికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

విద్యుత్ కార్మికులను నిర్బంధించడం దారుణం

ప్రజాశక్తి నెల్లూరు: విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కార్మికుల సమస్యల పరిష్కారంకు విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 17వ తేదీన ఉద్యోగులు కార్మికులు చేపట్టిన నిరసన ప్రదర్శనను అడ్డుకునేచ ందుకు ప్రభుత్వం నిర్బంధాలను ఉపయోగిం చడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టివి వి ప్రసాద్, కె. అజయ్ కుమార్‌లు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసింది.ప్రభుత్వ అనుకూలమైన పవర్ జేఏసీతో అంగీకారం కుదుర్చుకొని వీటిని కార్మికులందరికీ వర్తింప చేయాలని చూడడం ప్రభుత్వ నిరంకుశ విధానానికి అర్థం అవుతుందన్నారు. .బకాయిలున్న మూడు డిఎలను చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 45 శాతం ఫిట్మెంట్తో పిఆర్‌సి వర్తింపచేయాలన్నారు. న్యాయమైన డిమాండ్లతో స్ట్రగుల్ కమిటీ చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలియజేశారు. ఆగస్టు 17వ తేదీ స్ట్రగుల్ కమిటీ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసుల ద్వారా విచ్ఛిన్నం చేయాలని అప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వం ప్రయాణిస్తుందన్నారు.ఈ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

'దళిత ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి'

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్రంలోని (దళితులను) ఎస్‌సి కులానికి చెందిన వారిని సంక్షేమానికి , అభివద్ధికి దూరంగా పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. 2019 మే 30న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్ లుగా (మాల , మాదిగ , రెల్లి) విభజించి బడ్జెట్ కేటాయించకుండా ఎస్సీలకు సంక్షేమ పథకాలు పంచిపెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయాలు నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రులు కీర్తిశేషులు డాక్టర్ నందమూరి తారక రామారావు , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎస్సీల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు , ఇన్నోవా కార్లు , జేసి బీలు , ట్రాక్టర్లు , ఆటోలు మంజూ రుచేయడమే కాకుండా వాటిని తక్షణమే పంపిణీచేసి యజమా నులుగా తయారుచేశారన్నారు. ఎస్‌సిలపై దాడులు , దౌర్జన్యాలు , హత్యలు , శిరోముండనాలు, మహిళలపై అత్యాచారాలు చేయిం చడమే ధ్యేయంగా పెట్టుకున్నారే తప్పా సంక్షేమం , అభివద్ధి అన్నమాట ఎక్కడా వినబడలేదన్నారు. ఎస్సీలు అంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు . ఎస్సీ కులానికి చెందిన వారందరూ పార్టీలకు అతీతంగా తెలుగు దేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్యత , ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు.



వివాహేతర సంబంధంతోనే హత్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వివాహేతర సంబంధానికి అడ్డు తొలగించుకోవాలని ఒక పథకం ప్రకారం భార్య తన ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చినట్లు డి.ఎస్.పి. కోటారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా నిందితులను ప్రదర్శించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామానికి చెందిన దేవరింటి సత్యం కుటుంబం కూలి పనుల కోసం గత 9సంవత్సరాల క్రితం భార్య పిల్లలతో కలిసి తూర్పువీధిలో ఉన్న రైస్‌మిల్లులో పనిచేస్తూ జీవిస్తున్నట్లు తెలిపారు. రైస్‌మిల్లులో పని లేక మృతుడు సత్యం, భార్య కూలీ పనులకు వెళుతూ ఉన్న సమయంలో మృతుని భార్య లక్ష్మికి ఆత్మకూరుకు చెందిన సెంట్రింగ్ పని చేసే అక్బర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి తర్వాత అది వివాహేతర సంబంధంగా ఏర్పరచుకున్నట్లు వివరించారు. విషయం గమనించిన సత్యం పలుమార్లు భార్యతో గొడవ పడినట్లు వివరించారు. అక్బర్‌ను హెచ్చరించినట్లు పేర్కొన్నారు. దాంతో భర్తను అడ్డు తొలగించుకోవాలని అక్బర్‌తో కలిసి లక్ష్మి ఒక పథకం ప్రకారం చేసినట్లు తెలిపారు. 12వ తేదీ అర్ధరాత్రి 12:45 గంటల ప్రాంతంలో మృతుడు ఇంటి బయట వరండాలో నిద్రిస్తుండగా అక్బర్, లక్ష్మీ దాడి చేసి హత్య చేసినట్లు వివరించారు. అక్బర్ కత్తితో పొడవగా లక్ష్మీ రోకటిబండతో గాయపరిచి హతమార్చినట్లు పేర్కొన్నారు. ఎస్‌పి తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నిందితులను సోమవారం మధ్యాహ్నం 3:15 గంటలకు తిరుణాళ్ల తిప్ప బుగ్గేరు బ్రిడ్జి కింద ఉన్న అక్బర్, లక్ష్మిలను అరెస్ట్ చేసినట్లు వివరించారు. హత్యకు ఉపయోగించిన కత్తి రోకటి బండ స్వాధీనం పరుచుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సిఐ వేణు, ఎస్‌ఐలు ముత్యాలరావు, సాయి, రాజేష్ ఉన్నారు.

పొదుపు నగదు అపహరణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని మర్రిపాడు గ్రామంలో ఓ బిజినెస్ కరస్పాండెంట్ మూడు పొదుపు సంఘాలకు టోకరా వేసి లక్షల్లో పొదుపు నగదు కాజేసినట్లు పొదుపు సభ్యులు సంగం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు.. గ్రామంలో బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్‌గా ఓ యువకుడు నిర్వహించేవాడు. దాంతో గ్రామానికి చెందినవారంతా ఆ బిజినెస్ కరస్పాండెంట్ ద్వారానే లావాదేవీలు జరిపేవారు. ఈ క్రమంలో బాలాజీ, చెన్నకేశవ, బీబీ ఫాతిమా అనే మూడు గ్రూపులకు సంబంధించిన నెలవారి పొదుపు నగదును బిజినెస్ కరస్పాండెంట్‌కు ఇచ్చి బ్యాంకులో జమ చేయమని చెప్పేవారు. బ్యాంక్‌లో జమ చేస్తున్నట్లు పొదుపు సభ్యులకు రెండేళ్లుగా చెప్పి నమ్మబలికాడు. పొదుపు సభ్యులు రసీదులు అడగ్గా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసేవాడు. పొదుపు సభ్యులకు అనుమానం వచ్చి బ్యాంకులో ఆరా తీయగా అసలు విషయం బయటకు తెలిసింది. మూడు పొదుపు సంఘాలకు సంబంధించి లక్షల్లో నగదు మోసపోయామని గ్రహించారు. దాంతో మోసపోయామని గ్రహించిన మూడు సంఘాల పొదుపు సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టారు.

రైల్లో దొంగలు హల్‌చల్..

ప్రజాశక్తి-ఉలవపాడు : ఎక్స్‌ప్రెస్ రైల్లో దొంగలు ప్రయాణికులపై హల్‌చల్ చేసి బంగారం దోపిడీ చేసిన సంఘటన సోమవారం తెల్లవారుజామున ఉలవపాడు మండలం వీరేపల్లి వద్ద జరిగింది. వివరాల్లోకెళ్తే.. రైల్వే ఎస్‌ఐ ఒంగోలు వెంకటేశ్వరరావు ఇచ్చిన సమాచారం మేరకు.. హైదరాబాదు నుంచి చెన్నై వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజామున ప్రయాణికుల నిద్రపోతున్న సమయంలో మెడలో బంగారాన్ని దోపిడీ చేసుకొని వీరేపల్లి వద్ద రైలు ఆపి పరారైనట్లు తెలిపారు.ఈ దోపిడీలో నలుగురు దొంగలు ఉన్నట్టు పేర్కొన్నారు. సంఘటనలో రూ.2లక్షల విలువ చేసే సుమారు 40 గ్రాముల బంగారం దోచుకున్నట్టు పేర్కొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జగనన్న పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని హౌసింగ్ ఏఈ ఎప్రాయం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని డక్కునూరు, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన చేపట్టారు. మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్, ఉపసర్పంచ్ షేక్ రసూల్‌బీ, ఎంపిటిసి కె.అరుణ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

మహిళలను మోసగించిన సిఎం

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలపై భారంమోపుతూ నిత్యావసర వస్తువులపై ధరలు పెంచడం, గ్యాస్ సిలిండర్ పై ధరలు పెంచడం వల్ల అధిక ధరలకు మహిళలు నిత్యావసర వస్తువులు కొనలేక వారి కుటుంబాలు వీధిని పడుతున్నాయని తెలుగుమహిళలు ఆరోపించారు. గుడ్లూరు మండలం, రావూరు పంచాయతీ పరిధిలోని ఆవులవారిపాలెంలో మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. రావూరు యూనిట్ ఇన్‌ఛార్జి గంగు కృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షుడు గొల్లప్రోలు హరిప్రసాద్, ఆవుల శ్రీను, ఆవుల సుబ్బారావు, ఆవుల రామ్మూర్తి, కథనాయకుడు, గుడ్లూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, రావి సరిత, గద్దగుంట రామకృష్ణ పాల్గొన్నారు.

మేకపాటిని కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని సోమవారం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో సీతారామ పురం మండలానికి చెందిన వైసిపి నాయకులు కలిశారు. ముందుగా మేకపాటి రాజ గోపాల్ రెడ్డికి పూలమాలవేసి శాలువాకప్పారు. అనంతరం మండల రాజకీయ అంశా లపై చర్చించారు. మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య, జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, నాయకులు గాజుల పల్లి రామ్మోహన్ రెడ్డి, గుండ్లపల్లి తిరుపాలు, ఈరి ప్రసాద్, రమణయ్య పాల్గొన్నారు.

పంట కాలువ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు చెరువు మిగులు జలాల కాలువ వెంకట్రావుపల్లి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వద్ద నుంచి వాసిలి చెరువు వరకు తుమ్మ చెట్లతో నిండిపోయి పూడిపోయి ఉన్న పంట కాలువ పనులను వెంటనే ప్రారంభించాలని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ విషయమై సోమవారం ఆత్మకూరు నీటిపారుదల కార్యనిర్వాహణ అధికారి వారితో ఆత్మకూరు పురపాలక సంఘం వెంకట్రావుపల్లె ప్రాంతవార్డు కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, ఎపి రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ కలిసి ఈ విషయమై చర్చించారు. రాబోయేది వర్షాకాలం కాబట్టి జోక్యం చేసుకొని అత్యవసరంగా ఈ మిగులు జలాల కాలువ పనులను ప్రారంభించాలని ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈని కోరారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని ప్రజాసమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం బోగోలు ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, డాక్టర్ సీమ, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్‌పిటిసి కీర్తన, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, మద్దిబోయిన పద్మమ్మ, ఉదయ్ కుమార్, మేకల శ్రీనివాసులు, సాల్మన్ రాజ్, తోటపల్లి సాగర్, గండూరి శ్రీను, పెండ్లి వెంకటేశ్వర్లు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : మనబడి నాడు–నేడు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలలో జరుగుతున్న పనులను ఎపి ఈడబ్ల్యుఐడిసి అధికారి ఎఇ శ్రావణ్‌కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న మనబడి నాడు–నేడు నూతన తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాల భవన మరమ్మతుల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పేరెంట్స్ కమిటీ హెడ్ మాస్టర్‌లకు పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం శివరామిరెడ్డి, ఇంజనీరింగ్ సహాయకులు వెంకటేష్, షరీఫ్ పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా వార్డు సభ్యుల ఎన్నిక

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సీతారామపురం పంచాయతీలోని 6వ వార్డు, దేవమ్మ చెరువు పంచాయతీలోని 5వ వార్డు సభ్యుల ఉపఎన్నిక ఏకగ్రీవం అయ్యాయని ఎంపిడిఒ రంగసుబ్బారాయుడు తెలిపారు. సీతారామపురం పంచాయతీలోని 6వ వార్డు సభ్యుడిగా బండి రవికుమార్ తండ్రి బీరయ్య అదే విధంగా దేవమ్మ చెరువు పంచాయతీలోని ఐదవ వార్డు సభ్యురాలుగా లకిడి గంగాభవాని భర్త లకిడి బ్రహ్మయ్యలు నామినేషన్‌లు వేయగా సోమవారం మధ్యాహ్నంతో నామినేషన్ ఉపసంహారణ గడువు ముగియడంతో ఆయా వార్డు సభ్యుల స్థానానికి కేవలం ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో వారు ఇరువురిని ఏకగ్రీవం చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని పలు పంచాయతీల్లో అక్కడక్కడ తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని ఈ విషయంపై సర్పంచులు, అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకో వాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. వైస్‌ఎంపిపి పాలవల్లి మాలకొండారెడ్డి, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, ఎపిఒ శ్యామల, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివలీలమ్మ, ఎపిఎం శ్రీధర్ రావు, హౌసింగ్ ఏఈ ప్రసాదు, ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వరరావు, ఎంపిటిసిలు కోర్సిపాటి మహాదేవ రెడ్డి, చింతాబత్తిన విజయ లక్ష్మి, పసుపులేటి అమరావతి, వాసిపల్లి లీలావతి, విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచులు బోడి మండ్ల కృష్ణారెడ్డి, రావి ప్రసాద్‌నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, పలుకూరి సీతారామమ్మ, బుర్రి శ్రీవేణి, మండలంలోని ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి రూరల్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పట్టణంలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిపిఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ ఈ కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని తెలిపారు. సాయంత్రం అయ్యేసరికి ప్రధాన సెంటర్లతో పాటు నివాస ప్రాంతాలలో వీధులలో కూడా ప్రజలు నిలబడే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో దోమలు ప్రజలను విపరీతంగా కుడుతున్నాయని తెలిపారు. దీనివల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని, జ్వరాలు సంభవించడంతో ప్రజలు అనారోగ్యాలకు గురి అవే పరిస్థితి ఉందన్నారు. మున్సిపల్ అధికారులు దోమల నివారించేందుకు కాలువలలో మలాథిన్ ఆయిల్ స్ప్రే, నీళ్ల నిల్వ ఉన్న గుంతలలో ఆయిల్ బాల్స్, పిచ్చికారి పొగ పాగింగ్ చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ పని చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. గత కొన్ని నెలల నుండి దోమలు నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోక పోవడం ప్రజలపై వారికి ఉన్న శ్రద్ధ ఏ పాటిదో అర్థమవుతుందని తెలియజేశారు. మున్సిపల్ అధికారులు అధికార పార్టీ నాయకులకు పనులు చేయడానికి సమయం మంతా సరిపోతుందన్నారు. ప్రజా సమస్య లు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం కల్పించుకొని దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యం కాపాడాలని డిమాండ్ చేశారు. అలా జరగనే పక్షంలో త్వరలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణ మోహన్, జి.మధుసూదన రావు, నాయకులు బి.కిష్టయ్య, పి.సుబ్రహ్మణ్యం, వి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

లిఖితకు పురస్కారం



ప్రజాశక్తి-కావలి : వెంగళ రావు నగర్లోని 'సంయుక్త నృత్య కళానిలయం' ట్రైనర్, నాట్య కళాకారిణి లిఖిత, వారి శిష్య బృందం మనస్విని, మిస్కా, భవిత, సమయ, గాయత్రి, దుర్గా పావని, శివానాగేశ్వరి, హరిణి ఆదివారం హైదరాబాద్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో "పింగళి వెంకయ్య కళా సమితి" సౌజన్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, శ్రీ పింగళి వెంకయ్య విశిష్ట సేవా పురస్కార మహోత్సవం కార్యక్రమంలో సోమవారం పాల్గొని, మహిళలపై జరుగుతున్న దాడులపై అవగాహన కల్పిస్తూ నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత ఎపి నీటి పారుదల శాఖ చైర్మన్ సముద్రాల. వేణు గోపాలాచారి, విశ్రాంత జడ్జి బూర్గుల. మధుసూధనాచారిపై కార్యక్రమం నిర్వాహులు ఆర్ కె కళా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. నృత్య ప్రదర్శన అనంతరం సంయుక్త నృత్య కళా నిలయం చిన్నారులను నాట్యశ్రీ అవార్డులతోపాటు సర్టిఫికెట్స్, మెడల్స్‌ను అందజేశారు. అనంతరం సంయుక్త నృత్య కళానిలయం ట్రైనర్ నాట్యకళాకారిణి జి.లిఖితను ఏపి నీటిపారుదల శాఖ చైర్మన్ సముద్రాల.వేణు గోపాలాచారి, విశ్రాంత జడ్జి బూర్గుల. మధుసూదనా చారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. నాట్య మయూరి అవార్డు, విశిష్ట సేవా పురస్కారం అందజేశారు. సంయుక్త నృత్య కళానిలయం ట్రైనర్ లిఖితను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయం నుండి నుండి స్థానిక బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మేరీ మిట్టీ మేరా దేశ్‌లో భాగంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను రాజకీయాలకు అతీతంగా మనం స్మరించుకోవాలని గాంధీజీ కన్నకలలను జగనన్న గ్రామ స్వరాజ్యంలో భాగంగా సచివాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా వాలంటీర్లను పరిపాలన ప్రజల ముంగిట్లో తెచ్చారని వారు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు లెక్కచేయని మహనీయులను విద్యార్థులు దశ నుండి యువత ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుంటూ నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లిఖార్జున, ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు, అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని అప్పసముద్రం, ఆర్లపడియ పంచాయతీల్లో సోమవారం మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ మల్లికార్జున, సర్పంచ్‌లు ముట్టుకొండ లక్ష్మీనారాయణ మ్మ, తిరుపతి రెడ్డి నిర్వహించారు. మండల పరిధిలోని అప్ప సముద్రం ఆర్లపడియ గ్రామంలో దేశ్వాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సర్పంచ్ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సమరయోధులను పూల మాలలు వేసి వారి త్యాగాలను కొనియాడి వారికి ఘన నివాళులర్పించారు. అనంతరం సమరయోధుల స్ఫూర్తిని స్మరిస్తూ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాసులు, సర్పంచ్ గౌస్‌మొహిద్దీన్, ఎంపిటిసి సుభహాన్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకులు దిలీప్, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జరుగుతున్న నా భూమి- నా దేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం కరటంపాడు గ్రామ పంచాయతీలో ప్రజా ప్రతినిధులు సిబ్బంది జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి 100 మీటర్ల జాతీయ పతకాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థులు నిర్వహించిన ఈ ర్యాలీ గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు సిబ్బంది ఈ కార్యక్రమ విశేషాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవతి, పంచాయతీ కార్యదర్శి అంకయ్య, ఆరవీడు పంచాయతీ కార్యదర్శి ఎల్‌వి ప్రసాద్, పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ మెయిన్ రోడ్డులో ఎఎస్‌ఐ దేవదానం తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఆటోలలో పరిమితం కన్నా ఎక్కువ మందిని ఎక్కించుకొని డ్రైవింగ్ చేస్తే వారిని కఠినంగా శిక్షించి, వారికి అపరాధ రుసుము కూడా విధిస్తామని కఠినంగా హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్యులపై అంతులేని భారాలు

ప్రజాశక్తి-కోవూరు



మాట్లాడుతున్న కె.అజయ్‌కుమార్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై అంతులేని భారాలు మోపడంలో పోటీలు పడుతున్నాయని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్ తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ధరలు పెరుగుదల, ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించారు. ఈ జాతాలో పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రయివేటుకు ఇస్తామని ఆ విషయంలో వెనక్కి తగ్గేది లేదని పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రకటించడం దారుణమని తెలియ జేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాటలు ఏమయ్యా యని ప్రశ్నించారు. ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు శ్వేతపత్రం విడుదల చేయా లని వాళ్ళ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్, డీజిల్ విపరీతంగా పెరిగాయని, అంతేకాకుండా నిత్యవసర వస్తువులు, కూరగా యల ధరలు కూడా సామాన్యుడికి అందుబాటులో లేవని వారి పేర్కొన్నారు. సహజ వనరులను ఇబ్బడి ముబ్బడిగా దోచేస్తున్నారని వారు తెలియ జేశారు. దాంట్లో భాగంగానే జిల్లాలో ఇసుక, మట్టి తవ్వకాలు వల్ల రాజకీయ నాయకులు, బడా పెట్టుబడిదారులుగా మారడం మన కళ్ళ ముందే కనబడుతుందన్నారు. రియల్ ఎస్టేట్ దందాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టాల్సిన వాళ్లే దోచుకోవడం దారుణమని తెలియజేశారు. జొన్నలగడ్డ వెంకమ రాజు, గోనె దయాకర్, జి.శేషయ్య, చినిగి బాబు, సుబ్బారావు, బుజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం ఉప ఎన్నికల బరిలో 19వ తేదీన జరగనున్న ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నారు. 8వ తేదీ నుంచి ఎన్నికల నోటిఫికేషన్ ప్రారంభం కాక నామినేషన్లు, పరిశీలన అనంతరం సోమవారం ఉపసంహరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. టిడిపి మద్దతుదారుగా మంగళ తిరుమల, వైసిపికి సంబంధించి మేక కిరణ్, పరుసు వెంకమ్మలు పోటీలో నిలిచారు. ఈ ముగ్గురు అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించారు. మంగళ తిరుమలకు కత్తెర గుర్తు, మేక కిరణ్‌కు ఉంగరం గుర్తును, పరుసు వెంకమ్మకు మంచం గుర్తును కేటాయించారు. ఎల్ఆర్ అగ్రహారంలో ఆరు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. పాతూరులో మూడు, కొత్తూరులో రెండు, త్రాగేటివారిపాలెంలో ఒకటి ఏర్పాటు చేశారు. ఈ బూత్‌లలో మొత్తం 1312 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీటితోపాటు మండలంలోని పలు పంచాయతీలలో వార్డులకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

వేములపాడులోని 7వ వార్డుకు పోట్లూరి ఆదిలక్ష్మమ్మ, కాకి పుల్లమ్మ మధ్య పోటీ తత్వం నెలకొంది. వీరికి కూడా గుర్తులును కేటాయించారు. పొట్లూరి ఆది లక్ష్మమ్మ కు ప్రెజర్‌కుక్కర్‌ను, కాకి పుల్లమ్మకు గౌను గుర్తును కేటాయించారు.

ఏకగ్రీవమైన వార్డులు : మండలంలోని కమ్మవారిపాలెం 1వ వార్డు మెంబర్‌గా కర్లం సుమలత ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అలాగే చిన్నక్రాక పంచాయతీ పరిధిలోని 1వ వార్డుకు సురే యానాదిరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సోమవరపాడు పంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డుకు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఏపూరి విజయను ఏకగ్రీవమైనట్లు అధికారులు గుర్తించారు. అలాగే వేములపాడు పంచాయతీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన మెంబర్ ఉపసం హరణ అనంతరం పి.మాధవను ఏకగ్రీవమైనట్లు అధికారులు గుర్తించారు. 19వ తేదీన వీరి భవితవ్యాన్ని ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు.

ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.సతీష్ బాబు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో కలిగిరి సిఐ ఎమ్‌డి ఫిరోజ్ ఎల్ఆర్ అగ్రహారానికి వచ్చారు. అక్కడ జరుగుతున్న ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో జలదంకి ఎస్‌ఐ పి.ఆదిలక్ష్మి, ఎఎస్‌ఐలు దేవదానం, హరిబాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




'కాకర్ల' ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

మాజీ ఎంపిటిసి బొగ్గవరపు చిన్నయ్యకు టిడిపి నాయకులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ తక్షణ సాయంగా రూ.20వేలు అందజేశారు. సోమవారం మండలంలోని కొండాయపాలెం గ్రామ పంచాయతీ లోని మాసాయిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బొగ్గవరపు చిన్నయ్య 78 అనారోగ్యంతో నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితుడిని టిడిపి నాయకులు విషయాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు నియోజకవర్గం పార్టీ నాయకులైన కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి తక్షణసాయం కింద రూ.20వేలను అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ తుమ్మల భాస్కర్‌రావు పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా రామిశెట్టి..?

ప్రజాశక్తి-సీతారామపురం



మారంరెడ్డిపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా చైర్మన్‌గా మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య పేరును ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఖరారు చేసినట్లు వైసిపి వర్గాల సమాచారం. డైరెక్టర్లుగా తిరుపాలు రమణయ్యలు ఎంపికైనట్లుగా తెలిసింది. ఈ విషయం నేడో, రేపో అధికారికంగా వెలువడే అవకాశం ఉంది. త్వరలో ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వహించేందుకు వైసిపి శ్రేణులు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

తహశీల్దారు కార్యాలయంలో స్పందన

ప్రజాశక్తి-కావలిరూరల్

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాధవరెడ్డి మాట్లాడుతూ స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కారం మార్గం చూపుతామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎవి మోహన్, ఎంఇఒ వెంకటసుబ్బయ్య(2), అగ్రికల్చర్ ఎఒ లలిత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎం.సుధారాణి తదితరులున్నారు.

ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయం

ప్రజాశక్తి-అల్లూరు



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

శంభుని కాపులకు ఎస్‌సి హోదాతో ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయమని, శాసనసభ్యుల ద్వారా అధికారులపై ఒత్తిడి చేయడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమితి నాయకులు ఈ మేరకు వినతి పత్రం అందజేసి, భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లా డుతూ జిల్లాలోని తీరప్రాంత గ్రామాల్లో అక్కడక్కడ శంభునికాపులు ఉండేవారని తెలియజేశారు. మద్రాస్ నుండి తీరప్రాంతాలకు వచ్చి ఉన్నారని తెలియజేశారు. కావలి నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో ఉన్నారని వారికి గతంలో జిఒ నెంబర్ 25 తీసుకుని వచ్చి ఎస్‌సి సర్టిఫికెట్లు తీసుకున్నట్లు తెలియజేశారు. తద్వారా ఉద్యోగాలు కూడా పొందారని, దానిపై హైకోర్టు సమగ్ర విచారణ జరిపించి, ఆ జిఒను కొట్టి పారేసిందని, ఆ నియమకాలు కూడా రద్దు చేశారని తెలియజేశారు. ఈ విధంగా వారిలో ఎలాంటి అంటరానితనం గానీ, ఆర్థిక, సామాజిక రంగాలలో ఎలాంటి వెనుకబాటుతనం లేదన్నారు. అలాంటి వారికి ఎస్‌సి హోదాతో సర్టిఫికెట్ ఇవ్వటం తగదని హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టి వేసిందని తెలియజేశారు. ఇటీవల రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తీరప్రాంత గ్రామాలలో పర్య టిస్తూ, వారికి గతంలో రద్దు చేసిన దానిని పునరుద్ధరించి, వారికి సర్టిఫికెట్లు జారీ చేయడానికి అన్ని ప్రయత్నాల్లో ఉన్నారని కలెక్టర్, ఆర్‌డిఒతో మాట్లాడాలన్నారు. హైకోర్టులో కూడా పిటిషన్ వేశానని టీవీలు ద్వారా ప్రచారం చేసి ఉన్నారని తెలియజేశారు. గతంలో కూడా ఒక శాసనసభ్యులు చేసి అబాసుపాలయ్యారని, ప్రస్తుతం రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి దళితులైన మాల, మాదిగల నోరు కొట్టడం, తీర ప్రాంత గ్రామాలలో మంచి ఆర్థికబలం ఉన్నవారికి సర్టిఫికెట్లు ఇస్తామనడం, కులం చిచ్చుపెట్టడం సరికాదన్నారు. కాబట్టి తమరు పరిశీలించాలని తెలిపారు. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు ఇలాంటి జిమ్మిక్కులు చేయడం సహజమని తెలియజేశారు. కాపులకు ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వకుండా రాజ్యాంగపరంగా చట్టపరంగా వ్యవహరించా లని తెలియ జేశారు. కార్యక్రమంలో పొంగులూరి శ్రీనివాసులు, శ్రీధర్, దాసరి మనోజ్ కుమార్, అశోక్, ఆదిశేషయ్య, వెంకటేశ్వర్లు, సాల్మాన్, పొంగులూరి సుధాకర్, దానం మాల్యాద్రి, నరేంద్ర, పప్పు సుధాకర్, గడ్డం ప్రసన్నమ్మతోటి చాలా మంది పాల్గొన్నారు.

పిఆర్‌సి ఒప్పందాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



విద్యుత్ యాజమాన్యం 9వ తేదీన జెఎసితో చేసుకున్న పిఆర్‌సి ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆత్మకూరు డివిజన్ కార్యాలయం వద్ద కార్మికులందరూ లేబర్ కమిషన్ (విజయ వాడ)కు తమ నిరసనను లేబర్ కమిషన్ కార్యాలయం విజయవాడకు మెయిల్ ద్వారా తెలిపారు. కార్మికులు ఉద్యోగులు మెయిల్ ద్వారా పంపిన నిరసన పత్రాలకు రాష్ట్రవ్యాప్తంగా సమీకరించి లేబర్ కమిషనర్‌కు విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ రాష్ట్ర కమిటీ అందజేస్తుందని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని పరిగణలోకి తీసుకోకుండా మెరుగైన పిఆర్సి ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు జివి శివప్రసాద్, కొండమూరి హజరత్తయ్య, ఎ.మహేష్, ఎపిఎస్‌పిడిసిఎల్ నాయ కులు సిహెచ్. నరసింహా రెడ్డి, డివిజన్ నాయకులు టి.పెంచలరావు, యు.బాల కొండయ్య, కె.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రజకులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-విడవలూరు



: ఎపి రజక వృత్తి దారులకు రాష్ట్ర ప్రభుత్వం 90శాతం రుణాలు మంజూరు చేయా లని జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నేరెళ్ల శ్రీనివాసులు. రేకులగుంట అంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రజక వృత్తిదారుల సంఘం విడవలూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం విడవలూరు గ్రామం రామాలయం వద్ద నిర్వహించారు. సమావేశంలో నేరెళ్ల శ్రీనివాసులు రేకులకుంట అంకయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన రజకులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా రజక కార్పొరేషన్ ద్వారా ప్రతి కుటుంబానికి 90శాతం సప్తగిరితో రుణాలు ఇవ్వాలన్నారు. 12 మందితో నూతన కమిటీ ఎన్నికొన్నారు. గౌరవ అధ్యక్షులుగా కొత్తకోట వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా నేరెళ్ల రమణయ్య, కార్యదర్శిగా కంచర్ల సాయి, కోశాధికారిగా సురభి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రాంపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కోమటికుంట్ల కృష్ణ, మరో ఏడుగురిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎపి రజక వృత్తిదారుల సంఘం విడవలూరు మండలం కమిటీ అభినందనలతో అధ్యక్షులు నేరెళ్ల రమణయ్య, కార్యదర్శి కంచర్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ... వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ.. ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి తెలిపారు. కందుకూరు నియోజకవర్గం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌ఐకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి రూరల్ ఎస్‌ఐ ఎస్.సుమన్ పలు కేసులలో కనపరిచిన ప్రతిభకు గానూ ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి అభినందనలు తెలియజేవారు. ఇటీవల కావలిలో భారీ మొత్తంలో పట్టుకున్న గంజాయి కేసు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రతిభ కనబరిచిన సందర్భంగా రెండు అవార్డులను ఎస్‌ఐ సుమన్ అందుకున్నారు.

'నక్షత్ర'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని నక్షత్ర ఐఐటి, జేఈఈ అకాడమీలో ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, జానపద నత్యాలు వెస్ట్రన్ డాన్స్ ప్రదర్శనలు విద్యార్థులను అలరించాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కందుకూరు డిఎస్‌పి రామచంద్ర పాల్గొని. మాట్లాడుతూ భవిష్యత్తు విద్యార్థిని విద్యార్థులు అందరూ అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలను అందుకోవాలని మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, వివేకానంద సూక్తులను విద్యార్థులకు వివరించి వాటిని ఎలా అమలుపరచాలో తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు అందరికి త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అకాడమీ విధివిధానాలు, అత్యుత్తమ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బందం మొదలైన ప్రత్యేకతలకు ఆకర్షితులై చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను మా అకాడమీలో చేర్పించటం హర్షించదగ్గ విషయమని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మా అకాడమీపై వారికున్న నమ్మకానికి అనుగుణంగా అత్యుత్తమ విద్యను అందించడానికి కషి చేస్తామన్నారు. అకాడమీ ప్రిన్సిపల్ జార్జ్, చంద్రశేఖర్, దుర్గేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి మర్రిపాడు :



ఆవాజ్ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతుల అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మర్రిపాడు జెడ్‌పి పాఠశాలలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమం ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామ న్నారు. ఈ వ్యాసరచన పోటీలలో 25 మంది విద్యార్థులు పాల్గొనగా 9 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, 12 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మండల ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, ప్రధానోపాధ్యాయు రాలు పద్మలత, ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు రహమతుల్లా, కార్యదర్శి సయ్యద్ గౌస్‌బాషా, మండల కమిటీ సభ్యులు రసూల్ ఖాజావలి, గోరె మస్తాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీతాలివ్వాలని కార్మికుల వేడుకోలు..

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు జీతాలు ఇవ్వాలంటూ మండల అభివృద్ధి అధికారులను వేడుకుంటున్నారు. ఒక్కొక్క పంచాయతీలో 18 నెలలు మరికొన్ని పంచాయతీల్లో 14, 11 నెలలుగా విధులు నిర్వహిస్తున్న ఇప్పటికీ తమకు ఆయా పంచాయతీల్లో జీతాలివ్వడం లేదంటూ మండలంలోని కార్మికులంతా జలదంకి ఎంపిడిఒకు తమ బాధలను చెప్పుకున్నారు. గుర్రాల పెదమాల్యాద్రి, ప్రభాకర్, శంకరయ్య, చిట్టేటి శ్రావణి సంధ్య, మల్లికార్జున, పాజెర్ల రామయ్య, లీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిఐను కలిసిన టిడిపి నాయకులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సిఐ జి.వేణును సోమవారం ఆత్మకూరు టిడిపి నాయకులు సిఐ కార్యాలయానికి వెళ్లి శాలువాతో పూలమాలలతో సత్కరించారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజరెడ్డి, టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, నువ్వురుపాడు మాజీ సర్పంచ్ మస్తాన్‌వలీ, అడవి రెడ్డి, బిసి నాయకులు తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, ఎస్‌కె.మస్తాన్, పఠాన్ నజీర్, దండు ప్రవీను, సాగర్, పెంచలయ్య, బెల్లంకొండ ప్రవీణ్, మహిళా నాయకురాలులు కోటేశ్వరి, వజ్రమ్మ పాల్గొన్నారు.

'గాయత్రి'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు సోమవారం జరిగాయి. ప్రాంగణం ఎంపికలలో 68మంది డిగ్రీ విద్యార్థు లు అర్హత సాదించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను శ్రీ గాయత్రీ విద్యాసంస్థల ఎమ్‌డి సి.హెచ్. భరద్వాజ్, శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ .పి.గీతా శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

భోజన పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ఆర్‌డిఒ కార్యాలయం లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, తన మన వడు నవధీర్ రెడ్డి, జన్మ దినం సందర్భంగా మజ్జిగ, భోజన పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

In the Court of the IV Addl. District Judge, Nellore

I.A.No. 33 / 2018
O.S.No. 9 / 2018

Chereddy Manusha D/o **Srinivasulu Reddy,** USA. rep.by her General Power of Attorney Agent **Bijjam Yerukala Reddy,** S/o **Pitchi Reddy,** R/o Kothapalem Village, Jaladanki Mandal, SPSR Nellore District. - Petitioner/Plaintiff

Vs

1. **Cheetirala Tirumala Rao,** and 5 others - Respondents / Defendants

Notice

To,
R2. Narasamsetty Vasantha Lakshmi, W/o **Bomma Murali Krishna,** Resident of 11/114, Tukumani Mitta, Santha Peta, Nellore City.
R3. Bomma Deepkala, D/o **Murali Krishna,** Resident of 11/114, Tukumani Mitta, Santha Peta, Nellore City.

పై నెంబరున పిటిషనరు / వాది పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిని రెస్పాండెంట్స్ / ప్రతి వాదులు ఇతరులకు పరాదీనము చేయకుండా టెంపరరీ ఇంజంక్షన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే22-08-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.


పి. ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రజాశక్తి

43వ వార్షికోత్సవ

ఉదయగిరి నియోజకవర్గ ప్రత్యేక అనుబంధం - 12 పేజీలు

Advt Feature





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 15 ఆగస్టు 2023

43 ఏళ్ల ప్రజా ప్రస్థానం..!

సాధారణం నుంచి.. సాంకేతికత వరకు..



ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ప్రజాశక్తి సుదీర్ఘ చరిత్ర ఉన్నప్పటికీ 1981లో ప్రజాశక్తి దినపత్రికగా అవతరించింది. కార్మిక, కర్షక, కష్టజీవులు, ఉద్యోగులకు వెన్నుదనున్నగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి ప్రస్థానంలో 43 ఏళ్లు సాగింది. వామపక్ష, ప్రగతి శీల వాదులు ఎంతో ఉత్సాహం కలిగించే ప్రజాశక్తి వార పత్రిక నుంచి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రధాన పత్రికలలలో ఒకటిగా నిలిచింది. ప్రజాశక్తి ప్రస్థానంలో ప్రజలతోపాటు ప్రజాశక్తి సిబ్బంది, ఉద్యోగుల కృషి ఎంతో ఉంది. ప్రజాశక్తి పత్రికకు తొలి సంపా దకులుగా మోటూరు హనుమంతరావు వ్యవహరించారు. కంపోజింగ్ నుంచి. బుడి బుడి అడుగులతో ప్రారంభమైన ప్రజాశక్తి నేడు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది ఎడిషన్లతో దిగ్విజయంగా ముందుకు సాగుతోంది. ఆధునిక యంత్రాలు, సిబ్బందికి నైపుణ్యం, నూతన భవన నిర్మాణాలతో తనకుంటూ ఓ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసు కుంది. అంచలంచెలుగా సమగ్ర దినపత్రికగా నేడు రాష్ట్రంలో ప్రజల పక్షపాతిగా ప్రజాశక్తి సాగుతోంది.

నెల్లూరు జిల్లాలోని ప్రజాశక్తి ప్రస్థానం ఎంతో కీలకం. కేవలం ఒక్క విలేకరితో ప్రారంభమై నేడు అన్ని మండలాల్లో విలేకర్లతోపాటు జిల్లా కేంద్రంలో సిబంది, సబ్ ఎడిటర్లు, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకుని నిరంతరం వార్తా వాహిణి కొనసాగిస్తోంది. ప్రజాశక్తి ప్రజల పత్రికగా అనేక ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలిచింది. అవినీతి అక్రమాలు, సామాజికోద్యమాలపై ఎప్పటి కప్పుడు పరిశోధ నాత్మక కథనాలు ఇస్తూ అనేక విజయాలు సాధించింది. జిల్లాలో జరిగే రాజకీయ మార్పులు, అవినీతి కుంభ కోణాలను బయటకు తీసుకొచ్చి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. ఎందరో ప్రజాశక్తి సిబ్బంది, పాఠకులు, ప్రకటన కర్తలు సహాయ సహకారాలతో 43 ఏళ్ల దిగ్విజయ యాత్ర కొనసాగిస్తోంది. నేడు వార్షికోత్సవం



జరుపుకుంటున్న వేళ ప్రజాశక్తి నూతన ఒరవడిని అందిపుచ్చుకుంటూ ప్రజల పక్షాల మరింత గట్టిగా తన వాణిని వినిపిస్తుందని ప్రజలు ఆశపడుతున్నారు.

'గిరి'లో స్పీడ్ పెంచిన రాజారెడ్డి..

- అపూర్వ ఆదరణ ఘన స్వాగతాలు

ప్రజాశక్తి - ఉదయగిరి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి అండతో వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల ఆదరణ, ఘన స్వాగతాలు లభిస్తున్నాయి. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవడమే బాధ్యతగా గుర్తుచేస్తున్నారు. గడపగడపలో వృద్ధులు, మహిళలు, రైతులు, యువకులు చెప్పడం ఆశీర్వదించడం వెల్లువెత్తుతూ తండ్రిని మించిన తనయుడుగా యువ ముఖ్యమంత్రి జగన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి చరిత్ర తిరగరాస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని అ ది. కా ం



వైసిపిలో నెలకొన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ నియోజకవర్గంలో గడపగడప కార్యక్రమంతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త ముందుకు అడుగులు వేశారు. ఉదయగిరిలో జరిగిన పరిచయ సభ కార్యక్రమం నాటి నుండి మండలాల్లో గడపగడప కార్యక్రమం నిర్వహిస్తూ మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలన వస్తుందని తెలియజేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిలో రాష్ట్రంలో విజయం సాధిస్తుందని, ప్రజలంతా వైసిపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని భావిస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. విద్యారంగంలో నాడు-నేడు కార్యక్రమంతో బడుల రూపురేఖలు మార్చి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాడని హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు, గర్భిణులు, బాలింతలు, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తున్నారని తెలియజేశారు. మహిళా సాధారికత లక్ష్యంగా పొదుపు మహిళలకు పావలా వడ్డీ వైఎస్ఆర్ ఆసరా ద్వారా ఆర్థిక పరిపుష్టి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక జగనన్న చేయూత అన్ని వర్గాల వారికి నవరత్నాల ద్వారాలబ్ధి చేకూరే విధంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయి ముద్ర నిలిచి చరిత్రను తిరగరాస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గ ఎంఎల్ఎగా తనను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ



నాలుగేళ్లలో ప్రభుత్వ నవరత్నాలతో పాటు రాబోవు రోజుల్లో కూడా ప్రజలకు ప్రభుత్వం నుండి ఏ మేరకు లబ్ధి చేకూరే అంశాలను వలసలను నివారించేందుకు పరిశ్రమలను తీసుకొస్తామని ఉదయగిరిని పర్యాటకంగా తీర్చిదిద్దుతానని పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేస్తామని సాగు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధితో సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

గడపగడపలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న ఉదయగిరి వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



పూలతో ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

రైతు బాంధవుడు జగన్మోహన్‌రెడ్డి




- వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-జలదంకి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రైతు బాంధవుడు అని వైసిపి జలదంకి మండల రైతు విభాగం అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతుల శ్రేయస్సు కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతు నేస్తంగా ఉంటూ రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. వారికి అండగా నిలిచారన్నారు. ఆయా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ప్రభుత్వ ఫలాలు అందించడమే కాకుండా, సలహాలను ఇస్తున్నట్లు తెలిపారు. రైతు దేశానికి వెన్నుముక అయితే ఆ రైతుల ఆశయ సాధకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సాగుకు అవసరమైన విత్తనాలను, ఎరువులను సబ్సిడీపై అందిస్తూ రైతు నేస్తంగా మారారన్నారు.

సిఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

- కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ బాబు



ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ బాబు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాల వల్ల తమ పంచాయితీ ఎన్నో విధాల అభివృద్ధి చెందిందన్నారు. ఈ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనుల వల్ల తాను కూడా ఉత్తమ సర్పంచిగా ఎంపికై కలెక్టర్ ఉత్తమ సర్పంచ్ పురస్కారాన్ని అందుకోవడం జరిగిందన్నారు. తమ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. అనునిత్యం స్థానిక సమస్యలను తెలుసుకుంటూ గ్రామ పెద్దలు, ప్రజలతో సమాలోచనలు నిర్వహించి వారి సూచనల మేరకు అవసరమైన పనులు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను హెచ్చించి గ్రామంలో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు బోరు మరమ్మతులు, సైడు కాలువలు ఏర్పాటు స్వీయ నిధులతో చేస్తున్న మన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం కోసం తలపెట్టిన ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా గ్రామ పెద్దల సూచనల మేరకు అందజేస్తున్నమన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని పేర్కొన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా మౌలిక వసతులు కల్పించి అందరి ఆశీస్సులు పొందుతున్నానని పేర్కొన్నారు. పేదలకు నివేశన స్థలాలు ఇప్పించడమే కాకుండా, వారికి గృహ వసతి కల్పించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తు న్నానన్నారు. తమ పంచాయతీ పరిధిలోని 1వ వార్డు సభ్యుడు కర్ణం హరిబాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారన్నారు. ఇటీవల ఈ వార్డుకు అధికారుల ఉప ఎన్నిక ఖరారు చేయగా తాను అక్కడ ప్రజలతో, పెద్దలతో మాట్లాడి ఆ వార్డులో పోటీ లేకుండా ఆయన సతీమణి కర్ణం సుమలతను ఏకగ్రీవంగా ఎంపికయ్యేలా కృషి చేయడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి చోట ప్రతిపక్ష పార్టీలు నానా యాగి చేస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో తాను తమ పంచాయతీ ప్రజలకు అన్ని విధాల అండగా, అందుబాటులో ఉండడం వల్ల ఇక్కడ ఉపఎన్నిక పోటీ లేకుండా ఏకగ్రీవమైందన్నారు. తన హయాంలో శక్తి వంచన లేకుండా ప్రజలకు అవసరమైన తాగునీటి సమస్యను తీర్చడంతో పాటు అనాధిగా తిష్ట వేసిన అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కారణంగానే తాను పంచాయతీ అభివృద్ధికి ఏ కార్యం తలపెట్టిన అధికారుల సహకారంతోపాటు గ్రామస్తుల అండదండలు తన వెంట ఉండి నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ద్వారా ఇక్కడ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ అందుకుంటున్నారని తెలిపారు.

ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు

ప్రజాశక్తి-సీతారామపురం



స్థానిక బస్టాండ్ సమీపంలో అనాధిగా ఆక్రమణల జోరు కొనసాగుతుంది. అధికారులు పట్టించుకోనందున ఈ దురాక్రమణ పర్వం కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా ఇరిగేషన్, ఆర్అండ్‌బి, రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఈ అక్రమ గురించి ఏమాత్రమూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి చెందిన రాజకీయ నాయకుల వత్తిళ్ల కారణంగా అధికారులు సైతం మిన్నకుండి పోతున్నారు. ఎవరైనా వారి దష్టికి తీసుకెళ్లినప్పుడు మాత్రం నోటీసులు ఇస్తున్నామని చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారే తప్ప ఆ దిశగా కొనసాగడం లేదు. గతంలో బస్టాండ్ కూడలి వద్ద పంచాయతీకి చెందిన స్థలం ఆక్రమణలకు గురి కాగా అప్పట్లో ఎవరు ఎన్ని విధాలుగా గోల చేసినా నిర్మాణాలు జరిగిపోయాయి. బస్టాండ్ కూడలి నుంచి ఉదయగిరి వెళ్లే మార్గం వైపు అలుగు కాలువ పైన పలు నిర్మాణాలు ఆక్రమించుకొని నిర్మించినా ఎవరికీ పట్టలేదు. అలుగు ఆక్రమణ పై ఇటీవల జిల్లా ఇరిగేషన్ అధికారులు పరిశీలించి అలుగు ఆక్రమణకు గురైందని నిర్ధారించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ, తహాశీల్దార్ ను కోరతామన్నారు. కనీసం చెరువులో సైతం పలువురు ఆక్రమించుకొని పంటలు పండించుకున్న ఖండించలేని పరిస్థితి. గత కొన్ని ఏళ్లుగా చెరువుగట్టు ప్రాంతం లో ఆక్రమణ పర్వం కొనసాగుతోంది. స్థలాలు చదును చేయడం చిన్నపాటి ఉపాధి పనులు ప్రారంభించడం అనంతరం ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడం పరిపాటిగా మారింది. అలుగు కాలువ వెంబడి ఆక్రమణలు పెరిగిపోయాయి. రోడ్డు వెంబడి కూడా ఎక్కడ కాసింత స్థలం దొరికినా పాగా వేస్తుండగా ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. సీతారామపురం నుంచి డిజి పేట రహదారి వెంబడి ప్రభుత్వ భూమి, ఉదయగిరి రోడ్డు లోని శ్మశాన స్థలం కూడా ఆక్రమణకు గురవుతున్నాయి. వాటి గురించి రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదు. అదేవిధంగా అలుగు కాలువ వెంబడి నిర్మాణాలు ఎక్కువ అవుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక్కొక్కటిగా కాలువలోకి నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ ఆక్రమణల వలన కాలువలు చిక్కిశల్యం అవుతూ వరదల సమయంలో నీరు సాఫీగా వెళ్లే పరిస్థితి లేకుండా పై ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సీతారాంపురం నుంచి డిజి పేట వెళ్లే రోడ్డుకు ఇరువైపులా గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని దుకాణాలు నిర్మించుకున్న అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి చెరువులు, కాలువలు, రహదారి వెంబడి గల ప్రభుత్వ భూమి, స్మశానం వాటిక భూముల ఆక్రమణ పట్ల చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

సంక్షేమ పథకాలే వైసిపిని మళ్లీ గెలిపిస్తాయి..

దామెర్ల దేవదాసు - అన్నవరం సచివాలయ కన్వీనర్


దామెర్ల దేవదాసు

ప్రజాశక్తి -జలదంకి : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే సిఎం జగన్మోహ న్‌రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిని చేస్తాయిని అన్నవరం మాజీ సర్పంచ్, సచివాల యం కన్వీనర్ దామెర్ల దేవదాసు పేర్కొన్నారు. దేశంలోని ముఖ్య మంత్రుల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తదనంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాల వల్ల లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలం బన దిశగా అడుగులు వేస్తున్నా రన్నారు. నాడు వైఎస్ఆర్ పాలనలో నేడు జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సం తోషంగా ఉన్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రవేశపెట్టిన నాడు - నేడు కార్యక్రమం అందరి మన్ననలు పొందుతుందన్నారు. అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న చేయూత, ఆసరా, రైతు భరోసా అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, జగనన్న తోడు, వాహన మిత్ర తదితర వంటి సంక్షేమ కార్యక్రమాలు గొప్పగా ఉన్నాయన్నారు.

నవరత్నాలతో ప్రజలకు లబ్ధి

వైసిపి మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్‌రెడ్డి


చేవూరు జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి జలదంకి

జలదంకి మండల వైసిపి మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్‌రెడ్డి నిత్యం ప్రజల వెంటే ఉంటున్నారు. మండలంలో జగనన్న ప్రభుత్వ చేపట్టిన నవరత్నాలను ప్రజలకు చేరువు చేస్తున్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఏ ప్రభుత్వం చేయనంత అభివద్ధిని వైసిపి ప్రభుత్వం చేసిందన్నారు. నాడు- నేడు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన వంటి పథకాల ద్వారా నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువుల వైపు మళ్లించిందన్నారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు, వైఎస్ఆర్ ఆసరా, చేయూత వంటి సంక్షేమ పథకాల తోపాటు జగనన్న నేస్తం వంటి పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తద్వారా మండలాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించవచ్చని జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

వెనుకబడిన ప్రాంతంలో 'కాకర్ల' సేవలు


సంజీవని ఆరోగ్యం రథం ప్రారంభిస్తున్న నారా చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-సీతారామపురం

జిల్లాలోనే పశ్చిమ ప్రాంతంగా వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ల ప్రోత్సాహంతో విభిన్న రీతులలో సేవా కార్యక్రమాలు చేస్తూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ప్రజలకు దగ్గరవుతున్నాడు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాలను ప్రారంభించి కొంతమంది వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పలు సమస్యలతో బాధపడుతున్న పేదలను గుర్తించి వారికి ఆర్థికసాయం లేదా వైద్య సహాయం లాంటివి చేస్తున్నారు. అన్న సంజీవని ఆరోగ్య రథాన్ని నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించి ఆరోగ్య రథం ద్వారా నియోజకవర్గంలో 85 మెడికల్ క్యాంపులు నిర్వహించి థైరాయిడ్, ఫ్లోరైడ్, తదితర సమస్యలను గుర్తించి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. అలా 50 మందికి పైగా కంటి ఆపరేషన్లు, 100 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశారు. వింజమూరులో 110 రోజులపాటు నిర్విరామంగా అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తూ పేదలకు కడుపు నింపుతున్నాడు. అదేవిధంగా నియోజకవర్గంలో 100 మందికి పైగా వధువులకు ఓ మేనమామలా పెళ్లి కానుకలు అందించి చేయూతనిచ్చారు. వలసలను నివారించి యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వృత్తి విద్యా శిక్షణా తరగతులు ప్రారంభించి మొదటి విడతలో 30 మందికి టైలరింగ్, 20మందికి బ్యూటీషియన్ కోర్సులు నిర్వహించి ఉపాధి చూపించడం జరిగింది.


కోర్సు సర్టిఫికెట్లు అందజేస్తున్న కాకర్ల సురేష్.

అదేవిధంగా మరొక 50 మందితో రెండవ బ్యాచ్ ప్రారంభించారు. 10మందికి కారు డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసి మరొక పది మందితో రెండవ బ్యాచ్ ప్రారంభించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి కాకర్ల ట్రస్ట్ ద్వారా పలు క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేస్తూ యువతలో ఉత్సాహాన్ని నింపుతున్నాడు. 25 గ్రామాల్లో క్రీడలు నిర్వహించి యువతకు క్రీడాపోత్సాహకాలు అందించడం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన సుమారు 25 కుటుంబాలకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. సుమారు 100మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేయడం, వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో రూ.2.50 లక్షలతో మూగజీవాలకు బోరు, నీటి తొట్టెలను నిర్మాణం చేయించారు. నిరుపేద నిస్సహాయ స్థితి, ఆరోగ్య సమస్యలతో ఉన్న



నిర్విరామంగా జరుగుతున్న అన్న క్యాంటీన్


టిడిపి యువనేత లోకేష్‌బాబుతో కాకర్ల సురేష్


100 కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించారు. 50 మందికి పైగా రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ మరో 50 మందికి సిద్ధంగా ఉన్నాయని వేసవి కాలంలో రెండు ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కందుకూరు ఘటనలో మృతులకు రూ.15 లక్షల ఆర్థికసాయం అందించడం తన సేవా భావాన్ని చాటుకున్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ సహకారం సూచనలతో నియోజకవర్గంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రధానంగా ఈ ప్రాంత ప్రజలను వలసలు వెళ్లకుండా ఉపాధి కల్పించే లక్ష్యంతోనే కాకర్ల చారిటబుల్ ట్రస్టు పనిచేస్తుందని కాకర్ల సురేష్ తెలిపారు.


ఉదయగిరి జిల్లా సాధనకు నినాదాలు చేస్తున్న నాయకులు


ఉదయగిరి, ఆత్మకూరు ఎంఎల్ఎలకు వినతి


ఎంఎల్ఎలు అనిల్, రామిరెడ్డి, ఎంపి ఆదాలకు వినతి


టిడిపి యువనేత లోకేష్‌బాబుకు వినతి


ఎంపి విజయసాయిరెడ్డికి వినతి


నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఉదయగిరి జిల్లా ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యం



ప్రజాశక్తి - ఉదయగిరి

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగి కొత్తగా 26 జిల్లాలు ఏర్పాటు జరిగిన నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల సరిహద్దులోని 21 మండలాలను కలిపి ఉదయగిరి జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో డిమాండ్ బలంగా వినిపిస్తుంది. తద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధించగలరని వివిధ రూపాల్లో ఉద్యమాలు సాగుతున్నాయి. జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చిన వివిధ సందర్భాల్లో వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది. అయినా ప్రస్తుత పాలకులు ఆ వైపుగా జిల్లాల విభజన జరగలేదని ఈ ప్రాంత వాసులలో చర్చ జరుగుతుంది. గతంలో లాగానే జిల్లా కేంద్రానికి దూరం మాత్రం తగ్గలేదని నిరంతరం నెల్లూరు కేంద్రానికి పనుల నిమిత్తం రావాల్సి వస్తుందని, రాష్ట్రంలోని పార్లమెంట్ స్థానాలతో పాటు వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి 27 నుంచి 30 జిల్లాలుగా రాష్ట్రాన్ని పునర్విభజన చేయాలని, రాష్ట్రంలోని అన్నింటా వెనుకబడిన ఉదయగిరిని జిల్లాగా ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికగా ఉన్నది. పార్లమెంట్ స్థానాల వారీగా జిల్లాలు విస్తరించడం పరిపాలన సౌలభ్యం ప్రజలకు జిల్లా అందుబాటు వెనుకబాటుతనం ప్రాతిపదికలుగా చూసి జిల్లాల విభజన చేయాలని జనవిజ్ఞాన వేదిక ఉదయగిరి జిల్లా పోరాట కమిటీ డిమాండ్ చేస్తుంది. ఉదయగిరి ప్రాంతం కడప ప్రకాశం నెల్లూరు జిల్లా కేంద్రాలకు 100 నుంచి 150 కిలోమీటర్ల దూరం ఉందని తద్వారా జిల్లా కేంద్రానికి చేరాలంటే ప్రజలు అనేక వ్యయ ప్రయాసలకోర్చి దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యమకారులు వాదిస్తున్నారు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ఆత్మకూరు బద్వేలు కనిగిరితో పాటు గిద్దలూరు శాసనసభ నియోజకవర్గాల్లోని 21 మండలాలను కలిపి ఉదయగిరి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 10 లక్షల జనాభాకు ప్రయోజనం చేకూరుతుందని తద్వారా పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతం బాగా అభివృద్ధి చెందాలంటే ఉదయగిరిని జిల్లాగా ఏర్పాటు చేస్తే విద్య, వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ ప్రాంత వాసులు బెంగుళూరు, పూనే, చెన్నయ్, హైదరాబాద్‌లకు వలసలు నివారించవచ్చని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.

జిల్లాపై హీరోలు కాండీ ఉద్యమకారుల పిలుపు..

వెనుకబడిన ప్రాంతంపై అవగాహన, విజన్, దూరదృష్టి, నిర్దిష్ట ప్రణాళిక, ప్రశ్నించే నైజం, పోరాట పటిమ లేకుండా ప్రజాసేవ పేరుతో డబ్బు, దౌర్జన్యాల అర్హతలుగా భావించి రాజకీయాలలోకి రావడం, వారిని పూల మాలలతో ఆహ్వానించడం చాలా ప్రమాదకరం. ఈ చేష్టల వల్ల ప్రాతినిధ్యం వహించే ప్రాంతం అధోగతి పాలవుతుంది. సమాజం బేహార్లమయమవుతుంది. రాజకీయ అద్దె కూలీలు తయారవుతారు. ప్రశ్నించే వారే వీరి పాలిట అసలైన హీరోలవుతారు. మండలానికి నలుగురు తయారైతే చాలు. తాము సరైన పంథాలో వృత్తి, వ్యాపారాలను కొనసాగిస్తూ ప్రాంతంపై కనీస బాధ్యత వహించగలిగితే చాలు. వందేళ్ల వెనుకబాటుతనాన్ని పదేండ్లలలో అధిగమించవచ్చు. నేతల బాధ్యత రాహిత్యం నుంచే అన్నీ విప్లవాలు మొదలయ్యాయి. ప్రజా సేవను విస్మరించిన ఫ్రెంచి దేశపు రాజుకు ఏ గతి పట్టింది. కోటలు బద్దలయ్యాయి కదా ఉదయగిరి జిల్లా ఉద్యమకారుల నినాదంతో పిలుపునిచ్చారు.

అభివృద్ధి పథంలో గోపన్నపాలెం పంచాయతీ

- సర్పంచ్ గండు వెంకారెడ్డి



ప్రజాశక్తి -జలదంకి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో గోపన్నపాలెం పంచాయతీ అభివృద్ధి పథకంలో ముందుకు సాగుతుందని సర్పంచ్ గండు వెంకారెడ్డి పేర్కొన్నారు. 40 ఏళ్లుగా ఎర్ర బస్సు ఎరుగని తమ గ్రామానికి పల్లె వెలుగుల బస్సులు వస్తున్నాయన్నారు. ఏళ్ల తరబడి తిష్టవేసిన అభివృద్ధికి ఆటంకంగా మారిన ఎన్నో సమస్యలను తన పదవి కాలంలో ప్రభుత్వ సహకారంతో పరిష్కరించగలినట్లు తెలిపారు. తాగునీటికి తంటాలు పడుతున్న తమ పంచాయతీ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు జలజీవన్ పథకం ద్వారా బోర్లు ఏర్పాటు చేశామన్నారు. పైప్‌లైన్లను ఆధునీకరించి ప్రజల దాహార్తిని తీర్చామన్నారు. గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేశామన్నారు. శ్మశానాన్ని ఆధునికీకరించి అవసరమైన వసతులు కల్పించామన్నారు. గోపన్నపాలెంలో పచ్చదనం వెళ్లి విరిసేందుకు అనువైన చోట చెట్లను నాటించి ప్రగతికి బాటలు వేశామన్నారు. ప్రభుత్వ నిధులతో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టగా, మరికొన్ని చోట్ల స్వీయ నిధులను వెచ్చించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయడంతో పాటు పక్క గృహాలు నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను పార్టీకతీతంగా అర్హులకు అందేలా కృషి చేశానన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో అధికారులు, వలంటీర్ల సహాయ సహకారాలు మరువలేనివని తెలిపారు.

ఉదయగిరి అభివృద్ధికి కేరాఫ్ 'బొల్లినేని'

ప్రజాశక్తి-కలిగిరి

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉదయగిరి నియోజకవర్గాన్ని 3,600 కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించానని ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు పేర్కొన్నారు. 2019లో అధికారం చేపట్టిన వైఎస్ఆర్ ప్రభుత్వం అభివృద్ధిని చేయలేదని ఇప్పటికీ నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ మాత్రమూ అభివృద్ధి జరగ లేదని తెలియజేశారు. గత టిడిపి ప్రభు త్వ హయాంలో రూ.250 కోట్లతో కొండాపురం మండలం చింతల దేవిలో కామధేను ప్రాజెక్టును ఏర్పాటు చేయడం, 4648 ఎన్‌టిఆర్ గహాలు మంజూరు చేయడం, 28 459 కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది. పేద రైతులకు 127 ట్రాక్టర్లు, 6 వరి కోత యంత్రాలు, 3461 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసి రైతులను ఆదుకుందామని, 45 పంచాయతీ కార్యాలయాలు, 36 అంగన్‌వాడీ భవనాలు, 6 కమ్యూనిటీ భవనాలు, నిర్మాణాలు జరిపి అభివృద్ధికి బాటలు వేశామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1266 మందికి


యువగళంలో లోకేష్‌తో బొల్లినేని

రూ.12 కోట్ల 65 లక్షలతో వైద్య సహాయం అందించి ప్రాణాలను నిలిపి పేద ప్రజల గుండెల్లో టిడిపి ప్రభుత్వం నిలిచేలా చేశామన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి శాఖల ద్వారా 268.55 కిలోమీటర్ల మేరకు నియోజకవర్గంలో రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో 427.79 కిలోమీటర్ల మేరకు సిమెంట్ రోడ్డు నిర్మించడం అదే విధంగా వెనుకబడిన నియోజకవర్గమైన ఉదయగిరి కి మూ డు జాతీ య



గ్రామాల్లో మహాశక్తి పర్యటన సందర్భంగా మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు

రహదారులను తీసుకురావడం జరిగిందన్నారు. పామూరు నుంచి తిరుపతి వయా దుత్తలూరు నేషనల్ హైవే 67 కిలోమీటర్ల నిర్మాణం, కావలి నుండి సీతారామపురం నేషనల్ హైవే 110 కిలోమీటర్లు, 500 కోట్ల రూపాయలతో సీతారామపురం నుండి పోరుమామిళ్ల నేషనల్ హైవేకు ప్రతిపాదనలు టిడిపి హయాంలోనే తీసుకొచ్చామన్నారు. నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. నూతన టెక్నాలజీతో ఫైబర్ చెక్ డ్యాములు నిర్మించా మన్నారు. నియోజక వర్గంలో 1002 చెక్ డ్యాములు, 670 చెరు వుల అభి వృద్ధి చేయడం జరిగిందన్నారు. సాగునీటికి ప్రాధాన్యత క్రమంలో కావలి కాలువకు 600 క్యూసెక్కుల నుండి 1000 క్యూసెక్కుల సామర్థ్యం పెంపునకు 200 కోట్లు ఖర్చు చేశామన్నారు. సోమశిల ఉత్తర కాలువ 105 కిలోమీటర్ల అభివృద్ధి పరిచి చివరి ఆయకట్టు వరకు నీరు అందించామన్నారు. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ల్యాండ్ అక్వేషన్స్ పూర్తి చేసి నిర్మాణ పనులను చేపట్టామన్నారు.

ప్రభుత్వం మారిన తర్వాత పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి పనుల్లో ఏమాత్రం పురోగతి ఉన్నదో అందరికీ తెలిసినదేనని పేర్కొన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్‌కు రూ.692 కోట్లు మంజూరు చేయించామ న్నారు. ఉదయగిరి, వింజమూరులో 50 పడగల ఆస్పత్రులు 8 సబ్ సెంటర్లు ఒక ప్రాథమిక వైద్యశాలను నిర్మించామన్నారు. వింజమూరులో 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ బండ కింద పల్లి, అన్నవరం, తూర్పు ఎర్రబల్లిలో 33 / 11 కెవి సబ్ స్టేషన్‌లో నిర్మించడం జరిగిందన్నారు. జలదంకి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, సాయి పేట వాటర్ ప్రాజెక్టు తో పాటు సొంత నిధులు వెచ్చించి ఎన్‌టిఆర్ సుజల స్రవంతి ద్వారా 100కు పైగా మినరల్ వాటర్ ప్లాంట్లను నిర్మించడం జరిగిందన్నారు. కొండా పురంలో జూనియర్ కళా శాల, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 275 అదనపు తరగతి గదులు ఉదయగిరిలో ఇండోర్ స్టేడియం మంజూరు చేయించామన్నారు. ఈ అభివృద్ధి అంతా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తాను శాసనసభ్యులుగా ఉన్న కాలంలోనే చేశామన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఉదయగిరి నియోజకవర్గంలో ఏ మాత్రమూ అభివృద్ధి జరగలేదని ఎక్కడ ఆగిపోయిన పనులు అక్కడే ఉన్నాయని తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలోకి


లోకేష్‌కు ఘన స్వాగతం పలుకుతున్న బొల్లినేని

రాగానే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను మళ్లీ ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇటీవల కాలంలో నియోజకవర్గంలో యువ నాయకుడు లోకేష్ యువగళం పాదయాత్ర నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. అదేవిధంగా భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి వంటి కార్యక్రమాల తోపాటు 2024లో చంద్రబాబు నాయకత్వంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉదయగిరి ప్రాంతంలో వలసలను శాశ్వతం గా నివారించ డానికి పరిశ్రమలను తీసుకొచ్చా మన్నారు. వాటిలో స్థానికులకు ప్రాధాన్యత కల్పిస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఉదయగిరి నియో జకవర్గ మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు తెలియజేశారు.


కేంద్రమంత్రి గడ్కరితో బొల్లినేని

రోజురోజుకు పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు

- నిత్యం డయాలిసిస్‌కు పరిగెడుతున్న రోగులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో రోజు రోజుకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతూ ఉన్నారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే తాగునీరు, కలుషిత ఆహారం, కలుషిత వాతావరణం కారణాలతోనే ఈ వ్యాధులు సంక్రమిస్తున్నాయని సర్వత్రా పేర్కొంటు న్నారు. గణాంకాల ప్రకారం వరికుంటపాడులో 15 మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నట్లు నిర్ధారించారు. వీరు జిల్లా కేంద్రమైన నెల్లూరు, ఆత్మకూరు, ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు, కందుకూరు, కనిగిరి ప్రాంతాలకు వారానికి కనీసం మూడుసార్లు వెళ్లాల్సి వస్తుండడంతో వీరి మానసిక పరిస్థితి కూడా దుర్లభంగా మారింది. వరికుంటపాడు మండలం మొత్తం 24 పంచాయతీల్లో ఇంతమంది రోగులు పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం వీరికి సాయం అందిస్తున్నప్పటికీ అనుకున్నంత మేలు జరగలేదనే వాదన వీరిలో నెలకొంది. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఇటీవల వింజమూరులో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కానీ నెలలు గడుస్తున్న దయాలసిస్ కేంద్రం ఏర్పాటు కాలేదు. ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే మానసిక ఆందోళన తగ్గించి వారిని చైతన్యవంతులు చేసే బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రజలపై ఉందన్నది సత్యం. జిల్లా కేంద్రానికి 120 కిలోమీటర్ల దూరం వరికుంటపాడు తరచూ డయాలిసిస్ కోసం వెళ్లి రావడం తలకు మించిన భారంగా మారింది. ఈ పరిణామంలో నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సర్వత్రా పేర్కొంటున్నారు. కాయాకష్టం చేసుకుని బతికే వీరి ఆరోగ్యస్థితి రోజురోజుకి దిగజారడంతో కుటుంబంలో కూడా ఆందోళనలు పెరుగుతున్నాయి. వీరికి భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు పేర్కొంటున్నారు.



వారాని కి రెండు సార్లు ప్రకాశం జిల్లా కనిగిరికి వెళ్లి డయాలిసిస్ చేపించుకుం టున్నాను. దగ్గరలో వింజమూరు కానీ ఉదయగిరి లోకాని డయాలిసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుంది.

ముడియాల తిరుపాలు రెడ్డి
విరువూరు గ్రామం, వరికుంట పాడు మండలం.



ప్రభుత్వం అందించే డయాలిసిస్ పెన్షన్ రవాణా ఛార్జీలకే సరిపోవడం లేదు. కూలి పనులు చేయడానికి ఆరోగ్యం సహకరించడం లేదు. అధికారులు ఉదయగిరిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే మాకు ఎంతో మేలు

శేషం. పెద్ద వెంకయ్య,
గువ్వాడి గ్రామం, వరికుంటాపడు మండలం.



నా వయసు 54 కాని కిడ్నీ వ్యాధి సంక్రమించి కొన్నేళ్లుగా డయాలిసిస్ చేపించుకుంటున్నాను. ఆర్థిక ఇబ్బంది ఒకవైపు, ప్రయాణ భారం మరోక వైపు ఉంది. ఉదయగిరిలో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

సంచిపోయిన మాల్యాద్రి, వరికుంటపాడు

'వెలుగొండ' కలగా మిగిలేనా..?

- నిలిచిన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు - ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-వరికుంటపాడు



జిల్లాలో వెనుకబడిన మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలకు వరప్రసాదంగా చెప్పుకునే వెలుగొండలో అంతర్భాగమైన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు అందని ద్రాక్షగా మిగిలి దర్శనమిస్తుంది. నిన్నటి వరకు నత్తనడకన సాగిన పనులు ప్రస్తుతం నిలిచి ఇక పనులు సాగడం కలగానే మిగిలాయని నియోజకవర్గ ప్రజలు విరుస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు వెలుగుతున్నాయి.

వైఎస్ హయాంలో శిలాఫలకం... 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 1650 మీటర్ల పొడవు, 32 మీటర్ల ఎత్తుతో పెద్దిరెడ్డిపల్లి వద్ద నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులో ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టు ఎడమ వైపు కాలువ నుంచి 2.501 టిఎంసిల నీరు నిల్వ ఉండేలా రూపకల్పన చేశారు. తద్వారా ఆయా నియోజకవర్గాల ప్రజలకు సాగు, తాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ నేపథ్యంలో రూ.1,100 కోట్లతో పెద్దిరెడ్డిపల్లి వద్ద చేపట్టిన ప్రాజెక్టుకు ఎంపి ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, ప్రస్తుత ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిలు 2007లో శంకుస్థాపన చేయగా, 2009లో పనులు ప్రారంభించారు. తొలుత జోరుగా పనులు సాగాయి. 2016 నుంచి పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వాలు మారుతున్నా పనులు మాత్రం ఆశించిన రీతిలో ముందుకు సాగ లేదు. అంతంతమాత్రంగా సాగిన పనుల్లోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ అక్కడి నుంచి యంత్రాలు, సామగ్రిని తీసుకొని వెళ్లిపోయారు. పనులు ఆపేసి ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఎవరూ పట్టించుకోలేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చేసిన పనులు వృథా.. చేపట్టిన అరకొర పనులు సైతం శిథిలావస్థకు చేరాయి. పనులు నిలిచిపోవడంతో ఆ ప్రాంతంలో కంపచెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. వాటి ప్రభావంతో రిజర్వాయర్ కట్ట నెర్రెలు బారీ అలాగే రివిట్మెంట్ పనులు సైతం అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వర్షాలు కురిసినా, పశువులు సంచరించిన సమయాల్లో కింది భాగంలోని కోతకు గురైంది. దీంతో అటువైపు చూసిన అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నటికి పూర్తయ్యేనో...? ప్రాజెక్టు పనులు 2013 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అయితే ఆ సమయానికి పూర్తికాక మరో రెండేళ్ల పాటు గడువు పెంచారు. ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోగా, సమగ్ర పర్యవేక్షణ సైతం కొరవడడంతో ఈ పరిస్థితి దాపురించింది. దీంతో ఈ ప్రాజెక్టు ఎప్పటికి అందుబాటులోకి వస్తుందోనని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు దృష్టి విద్యార్థులకు మ సారించి ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించాలని వారు కోరుతున్నారు.


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43rd Anniversary
Prajasakti Telugu Daily
శ్రీ జి.పి. విజయభాస్కర్ రావు
ఎంపిడిఓ, వరికుంటపాడు
శ్రీ పేర్నంపాటి పెద్ద మౌలాలి
సర్పంచ్
తోటలచెరువుపల్లి గ్రామ పంచాయతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం అను నినాదంతో..
అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన
ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
గ్రామ సచివాలయ సిబ్బంది
తోటలచెరువుపల్లి గ్రామ సచివాలయం
వరికుంటపాడు మండలం


ప్రజాశక్తికి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
43rd Anniversary
Prajasakti Telugu Daily
శ్రీ ఎస్.మల్లికార్జున రావు
ఎం.పి.డి.ఓ., ఉదయగిరి
సమాజశ్రేయస్సు కోసం
నిరంతరంగా
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు
15th August
శ్రీమతి అక్కి ప్రమీల
సర్పంచ్, క్రిష్ణంపల్లి
శ్రీమతి ఎం.లక్ష్మి నారాయణమ్మ
సర్పంచ్, ఆర్లపడియ
గ్రామ సచివాలయ సిబ్బంది
క్రిష్ణంపల్లి గ్రామ సచివాలయం
ఉదయగిరి మండలం


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం !
ప్రతికథనం - ప్రజాగణం !!
ప్రతి క్షణం - ప్రజాసంక్షేమం !!!
ప్రజల పత్రిక ప్రజాశక్తి
43వ వార్షికోత్సవం
సందర్భంగా
ప్రజాశక్తి సిబ్బందికి
మరియు విలేకర్లకు
వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు
ఎ. సతీష్ బాబు, A.E.E.,
R.W.S. & S., జలదంకి మండలం


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
43rd Anniversary
Prajasakti Telugu Daily
శ్రీ ఎన్. మల్లికార్జున రావు
ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీమతి పి. గీత
సర్పంచ్, జి. చెరువుపల్లి
శ్రీమతి ఎం.తిరుపతమ్మ
సర్పంచ్, జి. చెర్లోపల్లి
శ్రీ జి.వెంకట రామయ్య
సర్పంచ్, జి. అయ్యవారిపల్లి
15th August
Happy Independence Day
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
ప్రగతిబాటన సాగాలని కోరుకుంటూ
ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
గ్రామ సచివాలయ సిబ్బంది
గంగులవారి చెరువుపల్లి గ్రామ సచివాలయం - ఉదయగిరి మండలం


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
శ్రీ వి. తిరుపతయ్య
సర్పంచ్, గణేశ్వరపురం
గ్రామ పంచాయితి
43
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ జి.పి. విజయభాస్కర్ రావు
ఎంపిడిఓ, వరికుంటపాడు
సమాజశ్రేయస్సు కోసం
నిరంతరంగా అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ మరియు
ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
గ్రామ సచివాలయ సిబ్బంది
గణేశ్వరపురం గ్రామ సచివాలయం - వరికుంటపాడు మండలం


ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఎన్. మల్లికార్జున రావు
ఎంపిడిఓ, ఉదయగిరి
15 August
శ్రీమతి సత్తెనపల్లి వరలక్ష్మి
సర్పంచ్, కొండాయపాలెం
శ్రామిక ప్రజల నేస్తం ..
కష్టజీవుల కరదీపిక..
ఉద్యోగులకు బాసటగా నిలుస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
గ్రామ సచివాలయ సిబ్బంది
కొండాయపాలెం గ్రామ సచివాలయం
ఉదయగిరి మండలం


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43 వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో..
అభ్యుదయ భావాలతో..
ఉన్నత విలువలతో ..
అంకితభావంతో..
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ మరియు
ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని (ఎం)
జలదంకి మండలం


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
Happy
INDEPENDENCE
DAY
శ్రీ ఎన్. మల్లికార్జున రావు
ఎంపిడిఓ, ఉదయగిరి
43rd ప్రజాశక్తి ANNIVERSARY
శ్రీమతి పి. పద్మ
సర్పంచ్, నేలటూరు
శ్రీ ఎన్. వెంకట స్వామి నాయుడు
సర్పంచ్, గన్నేపల్లి
ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచి..
ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న..
ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
గ్రామ సచివాలయ సిబ్బంది
నేలటూరు గ్రామ సచివాలయం, ఉదయగిరి మండలం


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
43
Happy
